www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 151 | శనివారం | 29, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## భావస్వేచ్ఛను గౌరవించాలి

- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ,మార్చి28(వార్త వేదిక సూర్య):** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం, గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన,

మిగతా 2లో..

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు







**హైదరాబాద్,మార్చి28(వార్త వేదిక సూర్య):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు, 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.



## ఇందిరమ్మ ఇళ్ల వేగం పెరగాలి

- బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు తక్షణమే చెల్లింపులు చేయాలి
- ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి
- ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య రానీయొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,మార్చి28(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌ను వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు తక్షణమే చెల్లింపులు చేయాలని, ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రానీయొద్దని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్‌లకు సూచించారు. జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలని, మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచిం చారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతల్లో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇళ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇళ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇళ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇళ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇళ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

### బోర్లు, హ్యాండ్‌పంప్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

వేసవి కాలంలో ఏ గ్రామంలో, పట్టణంలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి కలెక్టర్‌లకు సూచించారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని మంత్రి సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలని మంత్రి ఆదేశించారు. నీటికొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్‌పంప్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మంత్రి పొంగులేటి సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

### శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలి

మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆయన ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో

మిగతా 2లో..

## మయన్మార్‌లో భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం

- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- కొనసాగుతున్న సహాయక చర్యలు

**న్యూఢిల్లీమార్చి28(వార్త వేదిక సూర్య):** మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగాగాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా

కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు- యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతా వాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా



బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు-, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు- సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి

మిగతా 2లో..

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేం..

- తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం




**హైదరాబాద్, మార్చి28(వార్త వేదిక సూర్య):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది.

2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డీఏ పెంపు

- కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం



**న్యూఢిల్లీ,మార్చి28(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే.

కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.



## ఘనంగా జై సమీ దాన్ కార్యక్రమం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 28(వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోసియేషన్ భవనంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిదా న్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , జిల్లా నాయకుడు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, లాలయ్య,కుక్క దానయ్య, మండల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్,గునిగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కాసుల అంజయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ నుండి రేషన్ దుకాణాల ద్వారా
## సన్న బియ్యం పంపిణీ
**- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 28(వార్త వేదిక):** ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం జిల్లా పౌరసరఫరాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. 2024-25 పంట సంవత్సరంలో సన్నరకం ధాన్యం క్వింటాలు ఒక్కింటికి కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500/- చొప్పున బోనస్ చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఏప్రిల్ 2025 నుండి రేషన్ షాపులలో ఖచ్చితంగా సన్నబియ్యం మాత్రమే పంపిణీ చేయుటకు మార్గదర్శకాలు జారీ చేసియున్నారు. ఇందుకు సంబందించి జిల్లాలో 2,03,193 ఆహార భద్రత కార్డులు ఉండగా వాటిలో 6,37,964 లబ్దిదారులు మరియు



13,711 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటిలో 38,224 లబ్దిదారులు ఉన్నారు. మొత్తం 2,16,904 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 6,76,188 లబ్దిదారులు ఉన్నారు. అందుకు గాను ఏప్రిల్ మాసం పంపిణీ నిమిత్తం 100% సన్నబియ్యం కేటాయింపు అనగా 4307.669 మెట్రిక్ టన్నుల కేటాయించినట్టు తెలిపారు.

### ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకుడు
## నాగార్జున రెడ్డి ఇఫ్తార్ విందు

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని డ్రైవర్ కాలనీ ఉన్నా మజీద్ ఏ. నూర్‌లో ముస్లిం సోదరులకు పట్టణ కాంగ్రెస్ నాయకుడు బద్దం నాగార్జున రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఉపవాస దీక్ష పాటిస్తున్న ముస్లిం సోదరులకు శీతల పానీయాలు, ఖర్జూరలను, పండ్లు తినిపించి ఉపవాసాన్ని విరవింపజేశారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రంజాన్ నెల పవిత్రమైనదని ఈ నెలలో ముస్లిం సోదరులు ప్రార్థనలు




ఉపవాసాలు చేయడం వారి పవిత్రమైన దేవుని కొలుచుకోవడం చారిత్మాత్మమైన విషయమన్నారు. సమాజంలో అన్ని మతాలకు గౌరవం కలగాలని,శాంతి, శక్తి ,ప్రేమ సాహర్థతతో ముందుకు వెళ్లాలన్నదే వారు అనుసరిస్తున్న సిద్ధాంతమని తెలిపారు. సోదరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఏ నూర్ కమిటీ సభ్యులు ఎం.డి ఖలీల్, ఎం.డి ఇబ్రహీం, జానీ పాషా షా కీరుద్దీన్ అమీర్ అబ్బాస్ ,సలీం తదితరులు పాల్గొన్నారు.

### పొడిచేడు గ్రామ శివారులో అగ్ని ప్రమాదం
## టిప్పర్ లారీ పూర్తిగా దగ్ధం

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి సమయంలో భారీ ప్రమాదం చోటు చేసుకుంది.. టిప్పర్ లారీ (TS 12 UE 1332) అటు నుంచి బాటసారిగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు మోత్కూరుఅగ్నిమాపక కేంద్రం సిబ్బంది





సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకవచ్చారు. ఈ ఘటనలో లారీ పూర్తిగా కాలిపోయింది. అందులో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.ప్రాథమిక సమాచారం మేరకు షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు భారీగా వ్యాపించదానికి ఇంధన ట్యాంక్ కారణమై ఉండొచ్చని తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడి వెళ్లి మంటలు మరింత వ్యాపించకుండా చర్యలు జాగ్రత్తలు తీసుకున్నారు.అగ్ని ప్రమాదాల నివారణకు వాహన యాజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎలక్ట్రానిక్ లోపాలను సమయానికి పరిశీలించుకోవాలని అగ్నిమాపక సిబ్బంది సూచిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి : బట్టుపల్లి అనురాధ

**తుర్కపల్లి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు ఉన్న డబుల్ లైన్ బీటీ రోడ్డు పనులు తుర్కపల్లి నుండి దత్తాయి పెల్లి వరకు వన్ వే రోడ్డు ఉండడం వల్ల యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం ఉన్నందువలన భక్తులు ఎక్కువ సంఖ్యలో ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటారు వన్ వె రోడ్డు కూడా భగీరథ వాటర్ లైన్ లీకేజ్ వల్ల రోడ్డు మధ్యలో గుంతలు గుంతలు ఉండి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి .ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మార్చి 5వ తేదీ నుండి 27వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటనలు చేసి సమస్యలను వెలికి తీయడం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తానటువంటి వాగ్దానాలను నెరవేర్చ డంలో విపులమయ్యిందని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఐదు లక్షల రూపాయలు ఎంపిక గ్రామసభల్లోనే జరగాలని పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులు, పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లకు ఇస్తానని చెప్పినటువంటి తులం బంగారాన్ని అమలు చేయాలని మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని అన్నారు. పోరు బాట కార్యక్రమంలో వచ్చిన సమస్యలు ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి ములకలపల్లి గ్రామం మీదుగా గొల్లగూడెం వరకు మంజూరైన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని తుర్కపల్లి మండల కేంద్రంలోని ఏడవ వార్డు లోని ఎస్సీ బీసీ కాలనీలో మోరీలు నిర్మించాలని కొండాపురం గ్రామంలో ఒకటి రెండు వార్డులలో మోరీలు నిర్మించాలని మండల



వ్యాప్తంగా ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ సిపిఎం మండల కమిటీ సభ్యు లు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తుటి వెంకటేశం ఆవుల కలమ్మ గుండెబోయిన వెంకటేశం నాయకులు కోట నాగరాజు భూక్య లక్ష్మి కృష్ణమూర్తి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ఘన సన్మానం : ముస్లిం ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగి లి శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది మహిళా ఉపాధ్యాయుల ను ఎమ్మెల్సీ సన్మానం చేసినారు. అనంతరం ముస్లిం ఉపాధ్యాయ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయులకు తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తామని ప్రభుత్వంపై వచ్చేటి చర్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారుఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు లు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెరి వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి



శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్, ఫణికుమార్, మేకల జానా రెడ్డి,కిరణ్ కుమార్, నారాయణ రెడ్డి, అద్దంకి సునీల్, తీగల శంకరయ్య, వీరమళ్ళ శ్రీనివాస్ గౌడ్, కదారి కృష్ణ, బత్తుల భాస్కర్, బొడ్డు నాగయ్య,రవి శంకర్, లక్ష్మి నరసయ్య, అబ్బగోని



నాగయ్య,శ్రీవిద్య, సువర్ణ, పద్మ, విమల, లక్ష్మి ప్రభ, మునుగోడు మండల అధ్యక్షులు ఎండీ యూసుఫ్, ఎండి ముస్తఫా, వివిధ మండలముల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా భాద్యులు పాల్గొన్నారు.

## ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రఘునాథరాజు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు హిందూ ముస్లిం సోదరులకు ఉగాది ,రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునాథరాజు మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా వచ్చే ఉగాది ,రంజాన్ పండుగలు కలిసి రావడం శుభ పరిణామం అని అన్నారు హిందూ ముస్లింలు కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుల మతాల తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, గౌరవం ఇస్తుందని తెలియజేసినారు.



## నేడు ఉగాది బోనం మోత్కూరు ఆత్మ గీతం ఆవిష్కరణ

**మోత్కూరు మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
ఉగాది బోనం మోత్కూరు ఆత్మగీతం ఆవిష్కరణ పేరుతో మోత్కూరు పట్టణంలో బొడ్రాయి సెంటర్.లో ఈ నెల 29 సాయత్రం 6గం.లకు. సి. డి.ని ఆవిష్కరిస్తున్నట్లు సినీ రచయిత, అభినయ కళా సమితి అధ్యక్షులు అభినయ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జబర్దస్త్ రాజమౌళి హాజరవుతున్నారని తెలిపారు.



## ఉగాది ఏర్పాట్లపై మున్సిపల్ కమీషనర్ సమీక్ష

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
ఉగాది పండుగ పురస్కరించుకొని పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, లైటింగ్ సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో శుకరవారం నాడు కమీషనర్ కె. సతీష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉగాది వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకునేలా అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని



సూచించారు. ఆయా విభాగాలను ఏలాంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా వార్డులలో ఉన్న అధికారులు .ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు , జూనియర్ అసిస్టెంట్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భావస్వేచ్ఛను గౌరవించాలి

(మొదటి పేజీ తరువాయి)

నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమాని స్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు. కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

## ఇందిరమ్మ ఇళ్ల వేగం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహారించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాశ్రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

### మయన్మార్‌లో భూకంపం తాకిడికి
## 167 మంది దుర్మరణం


(మొదటి పేజీ తరువాయి)

పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ పూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు.



## జర తెగ్గొట్టండి సారు జర్నలిస్టుల భూమి పంచాయతి

ఒక ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఊరించింది
మరొక ప్రభుత్వం అస్సలు దాని ఉసే తీయడం లేదు
ఇచ్చినా పట్టాలు ఇంట్లోకి చేరాయి
ఇచ్చిన భూమి మాత్రం చేతికి రాకపాయే
పట్టాలు వచ్చి కొందరి బాధా
పట్టాలు రాకా మరి కొందరి బాధా
ఏందో ఈ భూమి పంచాయితీ జర తెగ్గొట్టండి సారు..
మా భూమి పంచాయతి
మీ భూమితో మేము కోటీశ్వరులు ఏమి కాము సారు
కుటికీ గతిలేకున్న ఉర్ల పొంటి తిరిగి సమస్యల వేటలో ఉన్నోళ్ళము
మేము ఉండడానికి కాస్తా గుడు అడుగుతున్నాం అంతె సారు
ఇంతకంటే ఏం చేయగలం మేమూ కలం నమ్ముకున్న కార్మికులం
కలం కార్మికులపై ఎందుకంత చిన్న చూపు
కాస్త కనికరించండి సారు...





- గుర్రాల నాగరాజు (జర్నలిస్ట్)
యాదాద్రి భువనగిరి జిల్లా
9573188975

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

### ఎన్ ఎస్.యు.ఐ.మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

**మోత్కూరు: మార్చి 28 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి.ఎస్.టి.బీసీ మైనార్టీ వర్గాలకు కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఏలాంటి పథకాలు అందలేదని, నేటి ప్రజా ప్రభుత్వ పాలన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లకు ఉచిత కరెంట్ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ నే మరోవైపు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పేరుతో బడుగు బలహీన వర్గాలకు 50 వేల నుంచి 5 లక్షల దాకా లోన్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ దరఖాస్తులకు ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఇంటర్నల్ ద్వారా ప్రభుత్వ స్వీకరిస్తుందని చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది



నిరుద్యోగులకు లబ్ది పొందనున్నారని ..ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎరసానపల్లి సందీప్, బషిపాక రమేష్, నాయకులు నిమ్మల రమేష్ తదితరు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, మార్చి 28(వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత గ్రామంలోని చిన్న మసీదు లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ జనహృదయనేత అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలకు అతీతంగా పండుగలు సామరస్యంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ సాగర్, అమీర్, నవీద్, హలీమ్ పలువురు నాయకులు,ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ మార్చి 28(వార్త వేదిక సూర్య)**
సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధనగర్ డివిజన్ వారసిగుడ లోని శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు తో కలిసి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభాతృత్వాన్ని చాటుతాయని అన్నారు. తెలంగాణా రాష్ట్రం అన్ని మతాల ప్రజల సహా జీవనానికి ప్రతీకని చెప్పారు. ఇఫ్తార్ విందుకు హాజరు కావడం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, సామల హేమ, రాసూరి సునీత, యువ నేత రామేశ్వర్ గౌడ్, నిర్వాహకులు బషీర్, అబ్దుల్, మునావర్, తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల సంరక్షణ కోసం నినదించిన మహిళలు


**హైదరాబాద్ మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల సంరక్షణ కార్యక్రమాలలో భాగంగా నీటి వృధాను అరికట్టడం నీటిని పొదుపుగా వాడుకోవడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా సంఘాలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వాక్ (వాటర్ లీడర్షిప్ అండ్ కన్జర్వేషన్) లీడర్స్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశ్రాంత అధికారి, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు కృష్ణాది శేషు పెంటపాటి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్





పాల్గొని మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం జల సంరక్షణకై ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు సేవ్ వాటర్ సేవ్ లైఫ్ జల సంరక్షణ మనందరి బాధ్యత నిర్మిద్దాం నిర్మిద్దాం ఇంకుడు గుంతలు నిర్మిద్దాం జలమే జీవనాధారం అంటూ నినదించారు.

## సీ.సీ రోడ్లు నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

**మోత్కూరు మార్చి 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో గతవారం రోజుల నుంచి సిసి రోడ్లను ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్నారని ఈ సి సి రోడ్లపై వాటర్ క్యూరింగ్ చేయకపోవడం వల్ల రోడ్డు పగుళ్ళు పడుతుందని భా.జ.పా జిల్లా నాయకులు గుంటి సతీష్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సిసి రోడ్ల నిర్మాణంలో తక్కువ కలపడం వల్ల రోడ్డు పనులు ప్రారంభించి వారం కాకముందే నాసిరకంగా ఏర్పడిందని ఇందుకు సంబంధించిన బిల్లు వెంటనే నిలిపివేయాలని, సంబంధించిన కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## శంషాబాద్‌లో జరిగే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : కె.రాజు

### విజయవంతం చేయండి ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు



**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు,తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 .22 తేదీలలో శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె, రాజు తెలిపారు. రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

వలస కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపెనీల యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి ఎక్కువ పని గంటలు చేస్తున్నారని ఏమాత్రం సేఫ్టీ లేకుండా వారితో పని చేయించి ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అంగవైకల్యం చెందిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే యాజమాన్యాలు గుత్తేదారులు కలిసి వారి సొంత గ్రామాలకు తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు

వలస కార్మికుల బ్రతుకులు దయనీయంగా ఉన్నాయని వారి సమస్యల మీద రాబోయే కాలంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. లేబర్ అడ్డా దగ్గర మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళా కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లాలోని లేబర్ అడ్డల దగ్గర బాత్రూంలు నిర్మించాలని షెడ్డుల నిర్మాణాలు చేపట్టాలని అన్నపూర్ణ పథకం ద్వారా ఐదు రూపాయల భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే కాలంలో ప్రసంగటితరంగా కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభల మొదటి రోజు ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ ర్యాలీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## టీఎన్జీఎస్ కాలనీలో మంచినీటి సమస్యను అధికారులు తక్షణమే స్పందించాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న



**మైలర్‌దేవ్‌పల్లి మర్చి 28 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో టీఎన్జీఎస్ కాలనీలో మంచినీటి సరఫరా సమయానికి అందకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ స్వప్న స్పందిస్తూ, కాలనీలో ప్రజలు నీటి కోసం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని, రోజువారీ పనులు చేయడానికి కూడా మంచినీరు దొరక్క అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో బోర్ వాటర్ అందుబాటులో లేకపోవడం, పూర్తిగా మంచినీటి సరఫరాపైనే ఆధారపడాల్సిన పరిస్థితిని పెంచిందన్నారు. అయితే, అనుకున్న సమయానికి నీరు రాకపోవడం వల్ల కాలనీవాసులు మానసిక, కష్టాలు పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానికులు ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి సమాధానం రాకపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తుందని స్వప్న తెలిపారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కాలనీలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లలిత, రమాదేవి, లక్ష్మి పార్వతి జ్యోతి రీనా దేవి పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలి

**మైలర్‌దేవ్‌పల్లి 28 (వార్త నివేదిక సూర్య):** క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలన దిశగా మరో కీలక అడుగు పడింది. వరల్డ్ టిబి దేను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అవగాహన కార్యక్రమంలో భాగంగా. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభ్యులు ప్రకాశ్ గౌడ్ టీబీ నిర్మూలనపై అవగాహన పెంచే ఐఈసీ ప్రచార బ్రోచర్స్‌లను అయన కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, “క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి. కానీ, సరైన అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ఇది ఇంకా సమస్యగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ‘టీబీ ముక్త్ భరత్ లక్ష్యాన్ని ముందుంచుకుని, ఉచిత పరీక్షలు, మందులు, పోషకాహార మద్దతు అందిస్తున్నాయి. ప్రజలందరూ దీనిపై అప్రమత్తంగా ఉండి, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలి” అని



ప్రజలకు సూచించారు.

ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ రహీం మాట్లాడుతూ, టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా మైక్రోస్కోపీ పరీక్షలు, ఎక్స్-రే స్కానింగ్, రక్తపరీక్షలు అందిస్తున్నాం. టీబీ రోగులకు సరైన వైద్య సేవలు, పోషకాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిక్షేపం కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది” అని తెలిపారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ, “ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో టీబీ పట్ల భయం పోగొట్టడమే కాకుండా, వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రోత్సహిస్తున్నాం.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలు వినియోగించుకోవాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో టీయూ టిబి సూపర్వైజర్ నరేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రహీం, హెల్త్ ప్రొఫెషనల్ మధుబాబు, టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిరణ్, ఆశా కార్యకర్త పద్మలత పాల్గొన్నారు.

## గోర్ జోలి భాషను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు

### గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, జరుపుల శివ ప్రచండ





**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
గోర్ బోలి భాషను గుర్తించి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వ తీర్మానం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి గిరిజన సమస్యలపై మాట్లాడిన కూనంనేని సాంబశివరావుకి అభినందనలు,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్. గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివప్రచండ. శాసనసభలో రాష్ట్రంలో అధికంగా మాట్లాడే గొర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం హర్షించదగ్గ విషయమని దేశంలో రాష్ట్రంలో అట్టడుగున ఉన్నటువంటి ఈ జాతుల పట్ల గిరిజనుల అభివృద్ధి వైపు రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ఆలోచన చేసి గోర్ బోలి భాషను రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి గిరిజన సమస్యలపై మాట్లాడిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,కి అభినందనలు తెలియజేశారు.. రాష్ట్ర ప్రభుత్వం పంపించిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి గోర్ బోలి భాషను రాజ్యాంగబద్ధంగా గుర్తించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ , గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ ప్రచండ డిమాండ్ చేశారు.

## వంద శాతం సబ్సిడీతో బ్యాంకు రుణాలు అందించాలి

### - సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్




**బొమ్మలరామారం, 28 మార్చి(వార్త వేదిక సూర్య):**
వందశాతం సబ్సిడీతో బ్యాంకు రుణాలను యువతకు అందించాలని సిపిఐ మండల కార్యదర్శి అన్యమైన వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ యువవికాసం సంక్షేమ పథకాలు అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి బ్యాంకు రుణాలు వంద శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసిన వారందరికీ రుణాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పల్లపు మల్లేష్ ,తుమ్మల జయమ్మ, వల్లపు ప్రశాంత్, పల్లపు రామకృష్ణ, వల్లపు లక్ష్మి, పల్లపు నరేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మోత్కూరు మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం పోరు బాటలో భాగంగా శుక్రవారం నాడు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీలపై తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందేజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు 2000 పెన్షన్ ను 4000 పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇచ్చిందని నేడు అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటిన ఇచ్చిన హామీలను గాలికే వదిలేసిందని ఆరోపించారు.

గ్రామాలలో రోడ్లు, మురికి కాల్వలు తాగునీటి సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బునాది కాల్వ పనులు నేటికీ ప్రారంభం కాకపోవడంతో రైతంగానికి




సాగునీటితో త్రీవ ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు కురుమేటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, పైళ్ల రాంరెడ్డి, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య, సావిత్రి, యాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు: బీసీ నేత లింగంగౌడ్ ఆగ్రహం

**సికింద్రాబాద్, మార్చి 28(వార్త వేదిక సూర్య):**
2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లను కార్పొరేట్ కళాశాలలో యదేచ్ఛగా కొనసాగిస్తున్నారుని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు పూర్తి గాక ముందే డబ్బులకు కక్కుర్తి బడి కొన్ని కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులను మభ్యపెడుతూ అడ్మిషన్లు కొనసాగిస్తున్నారని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా మొదటి సంవత్సరం అయిపోయిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ద్వితీయ సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్నారు.

కనీస ప్రమాణాలు ఫైర్ సేఫ్టీ తరగతి గదుల్లో వెంటిలేషన్ బాత్రూంలు కూడా సరిగా ఉండవని కమర్షియల్ భవనంలో ఒక్కో రూమ్‌లో వంద మంది విద్యార్థులను ఉంచి విద్యను బోధిస్తున్నారని ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఓయూ జేఏసీ నాయకులు బండి నరేష్ మాల మహానాడు నాయకులు చంద్రమోహన్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

## ప్రజల వద్ద నుండి దరఖాస్థులు స్వీకరిస్తున్న బీజేపీ నాయకులు

### కాంగ్రెస్ పార్టీది అభయహస్తం కాదు భస్మాసుర హస్తం : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

**నారాయణపురం మార్చి 28(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ 4000 రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని, ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని గుజ్జ గ్రామంలో ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని,ఈరోజు మేము తీసుకున్న



దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ గారికి మరియు జిల్లా కలెక్టర్‌కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణ పురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు అంతేకాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కానీ ఇతర అనేక పథకాలు రైతుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ గుజ్జ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కుకుడాల మహేందర్ రెడ్డి,ఎలిజాల శీను జిల్లా నాయకులు భాస్కర నరసింహ వంగరి రఘు నందగిరి జగత్ కుమార్ మండల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి భూసా శీను కట్కూరి వెంకటయ్య గౌడ్ ఆత్కూరి రాములు గోధుమ గడ్డ వెంకట్ రెడ్డి గూడూరు మంజునాథ్ రెడ్డి బద్దం యాదయ్య గౌడ్ కట్కూరి శ్రీకాంత్ గౌడ్ ఓర్సు విజయ్ ఎర్ర వెంకటేశం మల్లె నరేందర్ రెడ్డి చాడ రాములు చాడ అంజయ్య పడసనబోయిన యాదగిరి బంగారు నవీన్ చిలువేరు సతీష్ బొద్దుల సాంబశివ పోలోజు వెంకటేష్ చాడ శ్రీశైలం పడసనబోయిన శంకర్ బంగారు వేణు నీళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు వారికే కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లభావి పరిధిలో సర్వే నెంబర్ 151 లో మోత్కూరు మండలానికి చెందిన జర్నలిస్టుల 28 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రొసీడింగ్ కూడా ఇచ్చారని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ అన్నారు.శుక్రవారం నాడు మోత్కూరులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంభేత్కర్ చౌరస్తా వద్ద ఒకరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు.
సందర్భంగా ప్రదీప్ శర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకు కేటాయించిన ఇంటి స్థలాలకు కొంతమంది తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా ప్రతి నిత్యం అందుబాటులో వార్తలు ప్రచురిస్తున్నామని అయినా నేటి ప్రజా ప్రభుత్వం ఈ సమస్య ను పరిష్కరించ లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇంటి స్థలాలపై పలుమార్లు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకపోయిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,, అధికారులు వెంటనే జర్నలిస్టుల సమస్యను పరిస్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి అఖిలపక్షం రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు



మద్దతు తెలిపాయి. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు బుర్రు అనిల్, పిఏ సిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల నాయకులు చిప్పల పల్లి మహేంద్ర,నాథ్ , కొనతం యాకుబ్ రెడ్డి, పోన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, అన్నెపు వెంకట్, పులకరపు మల్లేశం గొలుసుల యాదగిరి తాడూరి లక్ష్మీ నర్సయ్య,, బోయిని ఉప్పలయ్య, బొల్లు యాదగిరి, గుండు వెంకట నర్సు కురిమేటి యాదయ్య , కందుకూరి ప్రకాష్, ఎడ్ల నరేష్, దామరోజు సత్యనారాయణ, బొడ్డుపల్లి మైసయ్య, గజ్జి మల్లేశం, గిరగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ జిల్లా నాయకుడు బందెల శ్రీనివాస్ జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి మద్దతు తెలిపారు.

# గ్రామాల అభివృద్దే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

**నాంపల్లి మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
రేవల్లీ గ్రామపంచాయతీలో నూతనంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్డుల నిర్మాణం, నిటి కొరత లేకుండా బోర్లు వేయిస్తూ నియోజక వర్గ మహిళల కొరిక మేరకు మద్యపాన నిషేధం చేస్తూ పెదలకు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ అణునిత్య నీయోజక వర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు





మాజీ సర్పంచ్ కొన్రెడ్డి వెంకటయ్య జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును వేయాలని వారు అధికారులకు తెలియజేశారు. మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్డును మంజూరు చేసిందని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో రేవల్లి గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ , సైదులు, ఏటెల్లి గిరి, కషిపాక మధు కొన్రెడ్డ్ లింగయ్య, కృష్ణయ్య మరియు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం

## శేరి గుడెం, దేశ తండాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణం

**నారాయణపురం మార్చి 28(వార్త వేదిక సూర్య):**
సమస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామ పంచాయతీ లోని దేశ్య తండాలో ఎన్ ఆ ర్జీ యస్ నిధుల ధ్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేయడం జరిగింది. గ్రామ ప్రాంతాల అభివృద్ధి ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా చెప్పారు. అదేవిధంగా వేసవి కాలము లో మంచినీరు దొరకక ప్రజలు అవస్థలు పడుతుంటే మంచినీటి ఎద్దడి నివారణకు స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు తమ సొంత నిధులతో బోర్లు వేయించి ప్రజల దహము తీర్చుటకు తీవ్ర కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా చెప్పటం జరిగింది.
ఈ యొక్క సీసీ రోడ్ల నిర్మాణం పనులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి అక్బర్ అలీ ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరెంటోతు ప్రజ్ఞా నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఏపూరి సతీష్ నారాయణ పురం. మాజీ సర్పంచ్ కొనిరెడ్డి నర్సింహా మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాచకొండ రమేష్ కంకణాల గూడెం మాజీ సర్పంచ్ శైలజ సత్య నారాయణ కంకణాలగూడెం కాంగ్రెస్ పార్టీ



గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలకృష్ణ ఆర్టీసీలో ఐఎన్టీయూసీ స్టేట్ ఉపాధ్యక్షుడు ఇదా శంకరయ్య మరియు కడ్తాల నర్సింహా బూరుగు అంజయ్య సిరిపంగి పెంటయ్య కడ్తాల చంద్రయ్య దారావత్ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి మాధవ రెడ్డి కడ్తాల కిషోర్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు మహిళలు పలుకొనడం జరిగింది.

# ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి మార్చి 28( వార్త వేదిక సూర్య):**
భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం ముస్లిం విద్యార్థులు అధ్యాపకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యాలయాలు మతసామరస్యానికి ప్రతిక అన్నారు. గత 20 ఏళ్ల నుంచి విజ్ఞాన్ విద్యాలయాలు చదువుతున్న వేలాదిమంది ముస్లిం విద్యార్థులకు ఉపవాస దీక్ష ప్రారంభం ఉపవాస దీక్ష ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీలోని ముస్లిం విద్యార్థులు అధ్యాపకు ఇఫ్తార్ విందు నిర్వహించడం సంతోషదాయకమని, ముందస్తుగా రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.










# నేడు నాగార్జున రైతు సేవా సహకార సంఘం సమావేశం

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
నాగార్జున రైతుసేవ సహకార సంఘం సమావేశం ఈనెల 29న సింగల్ విండో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పి. ఏ.సి.ఎస్. చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి 57వ, సర్వసభ సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగిల్ విండో పరిధిలో ఉన్న అన్ని గ్రామాల డైరెక్టర్లు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# చేనేత కార్మికులకు లక్ష రూపాయలు రుణమాఫీ పట్ల హర్షం

**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి మార్గదర్శకాలను విడుదల చేసిందని మోత్కూరు మున్సిపాలిటీ పద్మశాలి సంఘం కోశాధికారి నోముల రమేష్ నేత అన్నారు. శుక్రవారం నాడు రమేష్ నేత విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు రూ రెండు లక్షలు రూపాయలు తీసుకునే వారికి రూ..లక్ష మాఫీ చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ప్రభుత్వ నిర్ణయంపై రమేష్ నేత హర్షం వ్యక్తం చేశారు.



# ఖురాన్ కంఠస్థం చేసి నమాజ్‌లో చదివి వినిపించిన మజీద్ ఇమామ్ సాహబ్‌నీ ఘనంగా సన్మానించిన మజీద్ కమిటీ సభ్యులు

**నారాయణపురం మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పురస్కరించుకొని స్థానిక ముస్లీం సోదరులు మజీద్ ఏ మహ్మద్



ఖాసీం మజీద్ లో రంజాన్ నెల ప్రారంభమైన ప్రతి రోజు నుండి లైలతుల్ ఖద్ర్ రాత్రి వరకు ఇషా నమాజు అనంతరం తరావిహ్ నమాజు లో మజీద్ ఇమామ్ సాహబ్ షంషధ్ ఖురాన్ నీ కంఠస్థం చేసి స్థానిక ముస్లీం సోదరులకు తరావిహ్ నమాజు చదివించడం జరిగింది. వారికి భువనగిరి ఫేరోజ్ భాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మత పెద్ద మహ్మద్ ఉస్మాన్ సాహబ్ మజీద్ ఇమామ్ సాహబ్ షంషద్ కి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మజీద్ కమిటీ సధర్ సాహబ్ మహ్మద్ మునీర్, నాయబ్ సదర్ మహ్మద్ ఏజాస్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కమిటీ సభ్యులు మహ్మద్ అజీమ్,మహమ్మద్ సలీం,మహ్మద్ అఖిల్,మహ్మద్ ఆధిల్, అర్బాస్, అస్లామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 28-03-2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 14,49,694/-**

**శ్రీ స్వామి వారికి 1240 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 62,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 84,650/- |
| కైంకర్యములు | - | 3,901/- |
| సుప్రభాతం. | - | 3,600/- |
| బ్రేక్ దర్శనం. | - | 86,700/- |
| వ్రతాలు | - | 63,200/- |
| వాహన పూజలు | - | 11,500/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 8,100/- |
| పాతగుట్ట | - | 13,520/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,72,500/- |
| యాదఋషి నిలయం | - | 53,660/- |
| సువర్ణ పుష్పార్చన | - | 38,000/- |
| శివాలయం | - | 12,950/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 6,57,860/- |
| లాకర్స్ | - | 220/- |
| అన్నదానం | - | 11,833/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |








## దాశవ్వకు అండగా ఉంటా..

**గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్**

**నారాయణపురం మార్చి 28(వార్త వేదిక సూర్య):** నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వకు గత ఎనిమిది నెలల నుండి వృద్ధాప్య పింఛన్ నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి కవిత విద్యాసాగర్ దాశవ్వకు రూ.10 వేల ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య,ఉప్పల శ్రీను, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్, జనగాం నరసింహ, సండ శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## ఎకరాకు 25 వేల రూపాయల పరిహారం ఇవ్వాలి- సిపిఐ

**వలిగొండ మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట సాగునీరు లేక చేతికి రాకుండా పోతుందని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. వెంటనే ఎండిన పంట పొలాలకు ఎకరాకు 25 వేలు



నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య ,నరిగె యాదయ్య, మారోజు నరసింహ చారి, కన్న మైన పృథ్వీరాజ్, ఎర్ర కిరణ్ , మెట్టు లక్ష్మీనారాయణ, బాలగొని రాజు, ఎర్ర వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే చైతన్య యాత్రను జయప్రదం చేయండి- జోగు అంజన్న



**వలిగొండ మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** నేడు గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడానికి తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించే చైతన్య యాత్రకు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు, తెలంగాణ ఉద్యమ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలుపరిచే దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ చైతన్య యాత్ర లాలాపేట ఉద్యమకారుల రాష్ట్ర కార్యాలయంలో నుండి మొదలై ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## ఏప్రిల్ 21,22న హైదరాబాద్‌లో జరిగే ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలి

**వలిగొండ మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 21,22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభను జయప్రదం చేయాలని ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సంగిశెట్టి కిష్టాఫర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని జూన్ 2 వ తేదీ వరకు ఉద్యమ కారుల హామీలు అమలు చేయక పోతే మరో ఉద్యమం తప్పదని, ఏప్రిల్ 21,22 న నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు లక్ష్మయ్య, గంగదారి సత్తయ్య, మంటి లింగయ్య, గంధమల్ల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి మీటింగ్ ఏర్పాటు

**హాజరైన సంబంధిత శాఖల అధికారులు**

**విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి**

**గ్రామీణ ప్రాంతాలలో అవగాహన పెంచాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 28(వార్త వేదిక సూర్య):** మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్(మిషన్ పరివర్తన) జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా పోస్టర్ అవిష్కరించారు. ఈ నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి కమిటీలో ఉన్నటువంటి మెంబర్లయిన పోలీసు, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, ఎక్సైజ్, విద్యా శాఖ,విద్య , వైద్య, సార్ఫ్ న్యూ హెూప్ ఎన్ జీవో లు మత్తు పదార్థాలకు అలవాటు పడినటువంటి యువత పిల్లలు దాని బారి నుండి రక్షించి వారికి మెడికల్ మరియు రిహాబిలిటీషన్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. అదే విధంగా జిల్లాలోనీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఏసీపీ లక్ష్మి నారాయణ, సంక్షేమ అధికారి నరసింహా రావు, ఎక్సైజ్ సర్కిల్



ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా వైద్యఅధికారి మనోహర్, జెడ్పీ సిఈఓ శోభా రాణి, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, సిడిపివో జ్యోష్ణ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ డిఫెన్స్ కౌన్సిల్ శంకర్, ప్రకాష్ రెడ్డి, న్యూ హెూప్ ఎన్జీవో కోమలి, సార్ఫ్ ఎన్జీవో ప్రమీల, సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ శశికళ, యశోద, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ శ్రవణ్, మంజుల, సుమ, పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదాకా సిపిఎం పోరాటం ఆపదు

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

**రామన్నపేట: మార్చి 28(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులు, 24గ్రామాల్లో నిర్వహించిన సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర ముగింపు సందర్భంగా శుక్రవారం వచ్చిన ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా ప్రజలు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గంగా, పాత తాలూకాగా వెలసిల్లీ ఇప్పుడు మండలంగా మాత్రమే ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నది.నూతనంగా ఏర్పాటయ్యే నియోజకవర్గాల పునఃవిభజనలో రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి. శిదిలావవస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని దశబ్ద కాలంగా ప్రభుత్వం చెబుతూ కాలమెల్లదీస్తుంది. కనీస సౌకర్యాలు లేవు వెంటనే నూతన భవనం నిర్మించి మెరుగైన వైద్యం అందించాలి. రెండు దశబ్దాలు గడుస్తున్నా పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలు పూర్తి కావడంలేదు రైతులకు నీరందడంలేదువెంటనే పూర్తి చేయాలి. ఇప్పటికీ మండలంలో ఏ గ్రామానికీ కనీసం బస్సు సౌకర్యం లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ఇలా అనేక సమస్యలు



పెండింగ్లో ఉన్నవి. వీటితో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలి. లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలను గ్రామాల నుండి వేలాదిమందిని సమీకరించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో సిపిఎం పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతుంది. అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతాంగా సంక్షేమ పథకాలు అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ధర్నా లాల్ బహదూర్ కు



పాదయాత్రలో వచ్చిన సమస్యల వినతి పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పాదయాత్ర సారధి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బొడిగే రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- హాజరైన మత పెద్దలు
- కుల మతాలకు అతీతంగా కార్యక్రమం ఏర్పాటు
- రామన్నపేట డాన్ బోస్కొ హైస్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 28(వార్త వేదిక):** జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలోనీ కూడా డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం శుక్రవారం సాయంత్రం ముస్లీం సోదరులకి రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు మండలంలోని ముస్లీం సోదరులు, మత పెద్దలతో పాటు కుల, మత ప్రాంతీయ, రాజకీయ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ హాజరైయ్యారు. తను ఆహ్వానాన్ని మన్నించి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రంజాన్ మాసంలో ఈ విందు ప్రతి ఒక్కరికి ఆకలి విలువ తెలిసే విధంగా ఉంటుందని దీనికి ఎటువంటి తారతమ్యాలు, విభేదాలు లేకుండా ఆకలి తీర్చడమే ఉద్దేశంతో ఈ విందును ఏర్పాటు చేస్తారని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి విందును ప్రారంభించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన డాన్ బాస్కో మ్మాల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సోదరులు, వివిధ కూలలు, మతాలకు, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన ప్రముఖులు, ప్రిన్సిపాల్ జనార్దన్, సయ్యద్ ఖదీర్, అస్మాత్ బేగం, అనిల్ కుమార్, నవీన్ కుమార్, సునీత, హీనా, సంతోషి, అశ్వని, రేష్మా, విజయ లక్ష్మి, మహాలక్ష్మి, జోజప్ప, జువ్వేరియా, అఫ్రిన్, సౌమ్య, ఖాతోన్, హిరన్మయ్, మాధవి, మమత, శాజి, మణు, శ్రీకాంత్, ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, శోభరాణి, లింగస్వామి, నర్సయ్య, నజీర్, శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మోటకొండూర్ ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్**

**ముత్తిరెడ్డిగూడెం వైన్స్ వద్ద బార్ కేడ్‌లా ఏర్పాటు**


**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు జాగ్రతలు పాటించాలని మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు . ముత్తి రెడ్డి గుడెం గ్రామంలోని వైన్స్ ఆవరణలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని ఉన్నతాధికారుల సహకారంతో శుక్రవారం బార్ కెడ్స్ ఏర్పాటు చేయించారు.

అనంతరం వారు వైన్స్ ఆవరణను సందర్శించారు. బార్ కేడ్స్ పరిశీలించారు.వాహనాల రాకపోకలు గమనించి బార్ కెడ్ లు సరైన స్థలంలో అమర్చడం కోసం తానే స్వయంగా రంగంలోకి దిగి వాటిని సారి చేసారు . వైన్స్ ఆవరణంలో ఉన్న దుకాణాలకు కూడా




పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సొంతంగా జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు జరక్కుండా నివారించవచ్చని



అన్నారు. వైన్స్ ఆవరణలో రోడ్డుపై వాహనాలు ఎవరు కూడా పార్కింగ్ చేయరాదని హెచ్చరించారు. వైన్స్ వద్ద బార్ కేడ్‌లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, స్థానికులు, వాహన దారులు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూడిఐడి కార్డుల జారీను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**- కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 28(వార్త వేదిక):** యూనిక్ డిసెబిలిటి ఐడి కార్డ్స్ జిల్లాలో ప్రతి ఒక దివ్యాంగులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా



కేంద్ర ఆసుపత్రిలో భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీకారం చుట్టిన కార్డుల జారీ కేంద్రంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో 19250 మంది కార్డులు సదరం సర్టిఫికెట్ కలిగిన వికలాంగులు ఉన్నారని, ఇంకెవరైనా స్లాట్ బుక్ చేసుకోవడానికి ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ అర్హత పొందిన వారికి నిరంతరం జారీ చేయబడు తుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. కార్డు భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జారీ చేస్తున్నారని ఈ కార్డు పొందిన వారికి దేశంలో అన్ని విధాలుగా కార్డు ఉపయోగపడు తుందని, (విద్య ,వైద్య, ఉపాధి, పెన్షన్, రోడ్డు రవాణ, రైలు రవాణ,) పాసులు పొందుటకు, బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణాలు పొందడానికి అర్హతలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఈ రోజు స్లాట్ బుక్ చేసుకున్న 5 మంది వికలాంగులకు డాక్టర్లు నిర్ధారణ చేసి సాఫ్ట్ వేర్ లో నమోదు చేయడం జరిగిందని,



వారికి వికలాంగుల శాతం ననుసరించి ఈ కార్డులు పోస్టు ద్వారా పంపించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ రాజారాం, చిన్న నాయక్, డిప్యూటీ ఎంఎస్ డాక్టర్ కిరణ్, ఆర్ఎంఓ శ్రీనివాస్, డాక్టర్ పంజా నాయక్, డాక్టర్ శంకర్, డాక్టర్ రాజ లింగం, డాక్టర్ రమేష్, డాక్టర్ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** గ్రామలాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ. 11:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు., చిట్యాల మండలం నేరడ గ్రామ పంచాయతీ పరిధిలోని గోల్లోనిబావి గ్రామంలో రూ. 10.00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద – మోహన్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్రం ప్రవేశపెట్టి వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింలు నిరసన

**చిట్యాల, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** శుక్రవారం రోజు చిట్యాల మదీనా మస్జీద్ లో కేంద్ర ప్రభుత్వం పరవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్ 2024 వ్యతిరేకంగా ముస్లిలు వ




నిరసన వ్యక్తం చేసారు.ఈ బిల్ ముస్లింలను వంచించేలా ఉన్నా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేఖించాలని పిలుపునిచ్చారు. ఈ చట్ట సవరణ ద్వారా కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డులపై ప్రభుత్వ నియంత్రణ పెరుగుతుందని ఇది వక్ఫ్ సంస్థల ప్రతిపత్తినీ దెబ్బతిసేలా ఉందని అన్నారు

## నల్లగొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 42 సంవత్సరాలు పూర్తి చేసుకుని 43వ సంవత్సరము లోనికి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నల్లగొండ పట్టణ తెలుగుదేశం పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, వర్గాలకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి పార్టీని స్థాపించిన ఎనిమిది నెలల్లో అఖండ విజయాన్ని సాధించి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించారని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అందించడం జరిగిందని అన్నారు ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు నేటికీ నేటి ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ రేపటి ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు నల్లగొండ పట్టణంలో ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## పడకంటి మల్లేష్‌ని పరామర్శించిన కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండల పరిధిలో పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా



నాయకులు పడకంటి మల్లేష్ తల్లి పడకంటి జంగమ్మ 2రోజుల క్రితం చనిపోవడంతో శుక్రవారం రోజు స్వాయాన మల్లేష్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో పడకంటి రాజు గౌడ్,కొర్ర రమేష్ నాయక్,మోతిరాం, జైపాల్ నాయక్, శంకర్, జంగయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు






## రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలి

### అన్ని రకాల వడ్లను మద్దతు ధరకు కొనుగోలు చేసి అదనంగా బొనస్ చెల్లించాలి : సిపిఎం నేత జూలకంటి రంగారెడ్డి డిమాండ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28. (వార్త వేదిక సూర్య):**

రైతులు పండి0చిన పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని, అన్ని రకాల వడ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి వెంటనే బోనస్ చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగ ఆత్మస్థైర్యాన్ని కుంగతీసే విధంగా వుందని ఆయన విమర్శించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలు పెంచాలని రైతాంగం పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమాలకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు పుండు మీద కారం చల్లినట్టుగా ఉందన్నారు ప్రకృతి ఒకవైపు నుండి, పాలకులు ఇంకోవైపు నుండి మార్కెట్ శక్తులు మరోవైపు నుండి రైతాంగ మూలుగను పీల్చిపిప్పి చేయటానికి పూను కుంటున్నాయని విమర్శించారు. ఎన్నికలకు ముందు వ్యవసాయ ఉత్పత్తులకు స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల ప్రకారము మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేస్తామన్న మోడీ గారి మాటలు నీటి మూటల్కెనాయని ఎద్దేవా చేశారు. ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలన్న ప్రతిపాదనను తుంగలో తొక్కి ఉత్పత్తి ఖర్చులకే 21 శాతం తగ్గించి ఎంఎస్‌పిని నిర్ణయించటంతో రైతాంగము దిగ్భ్రాంతికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంభాల గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించలేదని అన్నారు. ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా నిధులను సాగుచేస్తున్న రైతులందరికి విడుదల చేయాలన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీని మిగిలిన వారందరికి చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరూ గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, అమలు చేయని ఎడల ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించాలన్నారు. శ్రీశ్కెలం సొరంగం మార్గంలో మృతి చెందిన కుటుంభాలకు ప్రభుత్వం రెండు కోట్లు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంభంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని తాగునీటి రిజర్వాయర్లలో స్టోరేజ్ చేయాలని అన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రేషన్‌కార్డులు, పించన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారో నిర్ధిష్టమైన కాలపరిమితి ప్రకటించాలన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి పెండిరగ్‌లో ఉన్నాయన్నారు. ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ధాన్యం కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణం, జాతీయ రహదారిల వెంట సర్వీస్ రోడ్స్‌ను వేయాలన్నారు. సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆధాయం రాబట్టాడానికి యల్ఆర్ఎస్ పథకం పెట్టిందని, కనీస మౌళిక సధుపాయాలు కల్పించాలన్నారు. మున్సిపల్ కేంద్రాలలో ఆస్థిపన్నులను విఫరీతంగా వసూలు చేస్తున్నారని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను గుర్తించిన లబ్ధిదారులకు వెంటనే చూపించాలన్నారు. సకాలంలో చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ధర్నా కార్యక్రమానికి పాలడుగు నాగార్జున అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, సిహెచ్ లక్ష్మినారాయణ, వి. వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గంజి మురళీదర్, పి నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, సరోజ, అనురాధ, శంకర్, చంద్రమౌళీ, ఆనంద్, నగేష్, వెంకులు, వెంకన్న, సైదులు, బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిల్డింగ్ & కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నల్లగొండ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయండి :ఏఐటియుసి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28. (వార్త వేదిక సూర్య):** భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఏడవ మహాసభ జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి, కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

శుక్రవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు

ఎదుర్కొంటున్నారు. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి. బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలి .సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరలదృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది అన్నారు. 50




సంవత్సరాలు దాటిన భవనిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలీ ఈ రంగం లో పనిచేస్తున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన ముడి సరుకుల ధరల వల్ల పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కొత్త కార్డు లు ఇవ్వాలి, క్లెయిమ్ ల డబ్బులు మంజూరు చేయాలనీ. ఆన్లైన్ పొరపాటు వల్ల చాలా తప్పులు దొర్లుతున్నాయని ,ఆధార్ అప్డేట్ల కోసం రెన్యువల్స్ కోసం రోజుల తరబడి కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టు తిరిగిన పనులు కావడం లేదు అనీ విమర్శించారు.. కావున భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరగబోయే పోరాటాల గురించీ ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది అన్నారు. ఏప్రిల్ 14,శనివారం నల్లగొండ ( ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ మిర్యాలగూడ రోడ్ )లో జిల్లా 7 వ మహాసభ జరుగుతుంది అని వెల్లడించారు. కావున జిల్లాలోని భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, పానం వెంకట్ రాములు, జిల్లా నాయకులు సకినాల అంజయ్య,పట్టణ అధ్యక్షులు గుండె రవి, పట్టణ కార్యదర్శి రెవల్లి యాదయ్య, కోశాధికారి గోపగానీ నరసింహ నాయకులు గుల్లి నరేందర్,వెంకన్న నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారు

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28.( వార్త వేదిక సూర్య):** మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధిస్తారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నల్గొండ జిల్లా, గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఉద్దేశించి పౌష్టికాహారం, వైద్య చికిత్సలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

భావితరాల భవిష్యత్తు గర్భిణీ స్త్రీల చేతుల్లోనే ఉందని,



వారు తీసుకోబోయే ఆహారం, జాగ్రత్తల పైనే పుట్టబోయే పిల్లలు ఆధారపడి ఉంటారని అన్నారు. అందువలన ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవడం, తల్లి, బిడ్డల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు .

దేవరకొండ ప్రాంతంలో మహిళల్లో రక్తహీనత, మాత, శిశు మరణాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మేనరిక వివాహల వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,అందుకే ఈ ప్రాంతంలో మహిళలు వివిధ రకాల జబ్బులతో బాధపడడం తాము గుర్తించినట్లు తెలిపారు .వీటన్నిటిని అరికట్టేందుకు మహిళల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా, సరైన సమయంలో వైద్య చికిత్సలు పొందడం, పుట్టబోయే బిడ్డ, పుట్టిన పిల్లల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దేవరకొండ ప్రాంతంలో సంభవించే ప్రతి శిశు మరణం కేసును కూలంకషంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. సరైన ఆహారం తీసుకోకుంటే పుట్టబోయే పిల్లలు అనారోగ్యంతో పుడతారని, అవయవాలు సరిగా లేకుండా పుడతారని, ముఖ్యంగా మేనరికం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు . గర్భిణీ స్త్రీలు తీసుకునే భోజనం పైనే భావితరాలుఆధారపడి ఉంటాయన్నారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు ,పప్పులు వంటి ఆహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు ,కూరగాయలతో పాటు, మాంసకృతులు తీసుకోవాలని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు జాగ్రత్తగా చూసుకోవాలని, ఆయా సమయాలలో టీకాలు వేయించడం, రోగ నిరోధక శక్తిని పెంచేందుకు అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు ,ఓఆర్ఎస్ పాకెట్లు, కొబ్బెర నీళ్లు , పళ్ళ రసాల వంటివి గర్భిణీ స్త్రీలు తీసుకోవాలని అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం అంతగా



పుడతారని చెప్పారు. భవిష్యత్తులో మహిళలు మంచి స్థానంలో ఉండాలంటే ఇప్పటినుండే పౌష్టికాహారంతో పాటు, బాగా చదువుకోవడం, ముందస్తు ప్రణాళిక వేసుకోవడం చేయాలన్నారు. మగ, ఆడ వివక్షతను విడనాడాలని, ఎట్టి పరిస్థితులలో లింగనిర్ధారణ పరీక్షలు చేయరాదని, ఒకవేళ ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు, చేయించుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కుమారుల కంటే కూతుర్లే తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నారని, అందువల్ల వివక్షను చూపించవద్దని పునరుద్ఘాటించారు.

దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించేందుకు ప్రయత్నించాలని ,అప్పుడే కుటుంబంలో విలువ పెరుగుతుందని,ఇందుకు ఖాళీగా ఉండకుండా చిన్న పనైనా చేసుకోవాలని, మహిళలపై గృహహింస ఇతర దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే తమను ఆశ్రయించాలని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మగపిల్లాడైన, ఆడపిల్ల అయినా ఒకటే అని, అందువల్ల ఆడ, మగ తేడా లేకుండా చూడాలని కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అంతేకాక ప్రసవమైన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని ప్రసవానికి ముందు ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎట్టి పరిస్థితులలో మేనరికం వివాహాలు చేసుకోవద్దని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత నుండి బయటపడేందుకు ఐరన్ మాత్రలు తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని దీనివల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ మాట్లాడుతూ సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల రక్తహీనత వస్తుందని ,ఆరోగ్యమైన బిడ్డ పుట్టడం తల్లి తీసుకునే ఆహారం పైన ఆధారపడి ఉంటుందని, కిషోర బాలికలు, మహిళలు జంక్ ఫుడ్ తీసుకోవద్దని ,ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ చేసినట్లయితే కిషోర బాలికలు వయసుకు ముందే రజస్వల కాకుండా ఆపవచ్చని,అలాగే బహిష్టులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. మహిళలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, దీనివల్ల అనేక సమస్యలు వస్తాయని ,అవయవాలు సరిగా లేకపోవడం వంటి వాటితో బిడ్డలు పుడతారని, ఎంసీపీ కార్డులను తప్పనిసరిగా వాడాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాల ఎడమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

స్థానిక పి హెచ్ సి డాక్టర్ రాజేష్, ఎంపీడీవో పద్మ మాట్లాడారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి బయటపడిన అనిత అనే కిషోర బాలిక తనకు రక్తం ఏ విధంగా పెరిగిందో తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఏఎస్పీలు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయాన్ని, తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు .

కాగా తహసిల్దార్ కార్యాలయంలో ఫర్నిచర్ కొరత ఉందని తెలుసుకొని ఫర్నిచర్ సమస్యను తీరుస్తామని చెప్పారు.గుడిపల్లి తహసిల్దార్ మధు హాసిని, పిహెచ్ సి సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.






## ప్రభుత్వం ఇచ్చిన హామీలు
# నెరవేర్చడంలో విఫలం
### - చంగిడి మనోహర్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లింగోజిగూడెం (3 వార్డు) గ్రామంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న ఇంతవరకు ఏ హామీలు నెరవేర్చక పోవడంతోటి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడం జరిగింది. వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్లు 2000 నుండి 4000 చేస్తామని హామీలు ఇచ్చి ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణికి 2500 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఈయడం ఇచ్చారని వాటిని నెరవేర్చడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు కావున ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి మండల ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్, ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుంది. కాంగ్రెస్,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ హామీలను నెరవేర్చే వరకు ఈ యొక్క కార్యక్రమం తెలంగాణలో ప్రతి ఒక్క అసెంబ్లీ కానిస్టేషన్లో మునుముందు కొనసాగిస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,కడారి ఐలయ్య యాదవ్, కట్ట కృష్ణ ,బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య, 26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం
### - సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లుగా చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. సింగిల్ విండో కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి చైర్మన్ దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రైతులందరికీ 100




శాతం రెండు లక్షలు రుణమాఫీ చేయాలి, పిలాయిపల్లి కాలువను మరమ్మత్తు చేసి మూసి జలాలతో మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చెరువులను నింపి రైతులకు సాగునీటి సదుపాయం కల్పించాలి, రూ. 64 లక్షలతో 750 మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణం, రూ. 16 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం, రూ. 13 లక్షలతో ఎస్ లింగోటం సంఘ భవనం మరమ్మతులు, చౌటుప్పల్ లో హార్టికల్చర్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి, ఓరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సంఘం ద్వారా టార్పాలిన్ కవర్లు అందజేయాలి, రైతు సమావేశం నూతన భవనం నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేయడంతో చైర్మన్ దామోదర్ రెడ్డి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, సంఘ కార్యదర్శి వై రమేష్ తో పాటు డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు రైతు ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధన సంస్థలో అటవీ శాఖ అధికారులకు శిక్షణ

**హైదరాబాద్,మార్చి 28 (వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ (ఇపిటిఆర్ఐ) 2025 మార్చి 27-28 తేదీలలో అటవీ రంగంలో కార్బన్ నిర్మూలన మరియు ప్రకృతి ఆధారిత పరిష్కారాలు అనే అంశంపై జిల్లా స్థాయి క్లైమేట్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ



కార్యక్రమం భారత ప్రభుత్వ విజ్ఞాన, సాంకేతిక విభాగం (డీఎస్టీ) నిధులతో నిర్వహించబడింది. ఇది తెలంగాణ ప్రభుత్వ పర్యావరణ, అటవీ, విజ్ఞాన మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇపిటిఆర్ఐ డైరెక్టర్ జనరల్ అయిన శ్రీ అహ్మద్ నదీమ్, ఐఎఎస్ఆధ్వర్యమున నిర్వహించబడింది.

అటవీ శాఖ నుండి జిల్లా అటవీ అధికారులు, అటవీ రేంజ్ అధికారులు, అటవీ విభాగ అధికారులు వంటి సీనియర్ అధికారులు ఈ వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను తెలంగాణ రాష్ట్ర వాతావరణ మార్పు కేంద్రం, ఇపిటిఆర్ఐ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ లో సభ్యులుగా వాతావరణ మార్పు కేంద్రం అధిపతి డాక్టర్ రాజేశ్వర్, డీఎస్టీ ప్రాజెక్ట్ నుండి సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ ఎం ప్రవీణ్ మరియు పరిశోధనా సభ్యులు సాధన చాగంటి, పత్లవత్ భాస్కర్ నాయక్, పోతుగంటి, ప్రవీణ్ చారి, మాధవి, లక్ష్మీ నారాయణ, స్టేట్ క్లైమేట్ ఫెల్లో అశ్వతికృష్ణ, పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని
# మున్సిపాలిటీ ఆఫీసు ముందు సిపిఎం ధర్నా

**చౌటుప్పల్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికై... ధర్నా. సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం పోరుబాటలో భాగంగా మార్చి 17 నుండి 27 వరకు మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని ఉన్నారు సమస్యలు పరిష్కరించ పోవడంతో వార్డులలో ప్రజలు సేవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ.

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు. ఇండ్లు. ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. మున్సిపాలిటీలోని ఇంటి పన్ను తగ్గించాలని కోరారు. తోపుడుబండ్ల వాళ్లకు మార్కెట్ను ఏర్పాటు చేయాలన్నారు. చౌటుప్పల్ పెద్ద చెరువుని నాగులకుంటను మంచినీటితో నింపి సుందరీ కరణ చేయాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని.




కస్తూర్బా స్కూల్‌ని డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల న్నారు. మున్సిపాలిటీలోని అన్ని స్మశానవాటి కలను నిర్మించాలని అన్నారు. అన్ని వార్డుల్లోని దివిస్ వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించాలన్నారు. గాంధీ పార్కు సుందరీకరణ చేసి సులాబ్ కాంప్లెక్స్ని నిర్మించాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రినీ త్వరగా ప్రారంభించాలన్నారు. LRS ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రోడ్లో వేస్తున్న అండర్ డ్రైనేజీని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ ఏర్పడి అభివృద్ధిలో




మాత్రం శూన్యమని విమర్శించారు.... ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా. అవ్వారి రామేశ్వరి. రాగిరి కృష్ణయ్య. నాయకులు బండారు నరసింహ. బత్తుల దాసు. ఆకుల ధర్మయ్య. దండ అరుణ్ కుమార్. గోపగోని లక్ష్మణ్. ఉష్కాగుల శ్రీనివాస్. కందగట్ల ఆనంద్. తూర్పునూరి మల్లేశం. బొడ్డు అంజిరెడ్డి. గుణమని ఐలయ్య. సప్పిడి శ్రీనివాసరెడ్డి. కల్వకుంట్ల శివ. ధర్మ రెడ్డి. బాతరాజు దశరథ. కృష్ణ. పాల్గొన్నారు.

## బంజారాల భాష భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చినందుకు
# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు : భూక్యా సంతోష్ నాయక్

**తుర్కపల్లి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో నిన్న బంజారాల (గోర్ బోలి) భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చుటకు తీర్మానం చేయడం జరిగింది,అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తీర్మానం ప్రవేశపెట్టిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు,



ఎన్నో ఏళ్ల నుంచి ఈ అంశం మీద కొట్లాడుతున్నాం అనేక ఉద్యమాలు, అనేక ధర్నాలు రాస్తారోకలు నిర్వహించడం జరిగిందని, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దాన్ని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని తెలియజేశారు, ఈ దేశంలో హిందీ భాష మాట్లాడే వారి తరువాత, రెండో అతి పెద్ద భాష మాట్లాడేది లంబాడీలు, 15 రాష్ట్రాల్లో ఈ భాష మాట్లాడుతున్నారు, ఎందుకంటే ప్రపంచంలో భిన్న సంస్కృతుల్లో గిరిజన సంస్కృతి ఒకటి, గిరిజనుల వేషాదరణ సంస్కృతి కట్టుబొట్టు వేషధారణ తండాలో సాంప్రదాయం, ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి, తీజ్ పండుగ, శితల భవాని పండుగ, సేవాలాల్ మహారాజ్ జయంతి, ప్రత్యేకంగా ఉంటుంది కాబట్టి, కాబట్టి అంతరించిపోతున్న ఈ గిరిజన సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది యూనివర్సిటీలో ఏర్పాటు చేసి ఒక డిపార్ట్మెంట్లో పిహెచ్డి రీసర్చ్ చేసే విధంగా పాఠ్యపుస్తకాల్లో ఇట్టి బంజారా చరిత్రను భావితరాలకు అందించాలని తెలియజేశారు.

# నీటి పొదుపు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్

**కొండాపూర్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** జలమండలి, ప్రజాహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలి ఆఫీస్ పేట్ డివిజన్ 15 నేతాజీ నగర్ కాలనీలో జల సంరక్షణ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నీటిని వృధా చేయకూడదు అని కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ కాలని వాసులకు తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి ఆఫీస్ పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమాలను జల మండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ మరియు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల, భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి, కృష్ణ, సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో




భాగస్వాములు కావాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కె నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంఠ, నరేష్ నాయక్, శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్, మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్, కాలనీ




పెద్దలు యువజన నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్‌ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్ని కాపాడినప్పుడే మంచు దిబ్బలు కాపాడబడతాయి హిమనీ నదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి అని తెలిపారు. వాటర్ బోర్డ్ సిబ్బంది, ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్, ఆదర్శ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# జల సంరక్షణకై ప్రతిజ్ఞ చేసిన మహిళా సంఘాల ప్రతినిధులు
## జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల జల సంరక్షణ ర్యాలీ

**హైదరాబాద్, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** జలమండలి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల సంరక్షణ భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా మహిళా సంఘాల ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవ ఎర్త్ ఫౌండేషన్ వాక్(వాటర్ లీడర్షిప్ అండ్ కన్జర్వేషన్)లీడర్స్ కృష్ణాది శేషు పెంటపాటి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ సిల్మా నాయక్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ విచ్చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానాటికి భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి అదేవిధంగా భూ ఉపరితల జలమట్టం కూడా తగ్గుతూ వస్తోంది.

ఈ సందర్భంగా ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా జలమండలి సౌజన్యంతో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మహిళా సంఘాలు కాలనీ సంక్షేమ సంఘాలు నీటి వృధా ను అరికట్టి ఈ వేసవిని విజయవంతంగా అధిగమించి రానున్న వర్షాకాలంలో నేల రాలే ప్రతి నీటి బొట్టుని పొడిచి పట్టుకునే విధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచేందుకు కృషి చేయాల్సిందిగా కార్యక్రమాలను నిర్వహించడం



జరుగుతుందని తెలియజేశారు. కృష్ణాది శేషు జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. సిల్మా నాయక్ జల ప్రతిజ్ఞ చేయించారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ జలమండలి 24/7 నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అన్నారు నీటి లభ్యత ఉన్నంతవరకే సరఫరా అనేది సాధ్యమవుతుంది నీటి విలువలు నిండుకుంటే సరఫరా కష్టమవుతుందన్నారు కావున నీటికి ఎద్దడి రాకుండా ఇబ్బందులు పడకుండా ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి జలమండలి అధికారులను లేదా తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చు అన్నారు.



టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు కే మమత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని అన్ని అంశాలను అవగతం చేసుకుంటున్నారని అదేవిధంగా జల సంరక్షణలో కూడా తమ బాధ్యత ఎంతో ఉండగలరని తెలియజేశారు. జల సంరక్షణ కార్యక్రమాలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మమత, ప్రియాంక, సంతోషి సునీత, అనురాధ ప్రసన్న దివ్య, దీప్తి, సతీష్ సార్ సంధ్య మేడం మన సుజాత మేడం అనురాధ మేడం సంతోషం, అరుణ, వై విజయ మేడం శోభ, శ్రావణి, నాగలక్ష్మి, సావిత్రి, విజయలక్ష్మి, చంద్రమోహన్, చంద్రమోహన్, సతీష్, యాదగిరి, నర్సమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదర సోదరీమణులకు తోఫా పంపిణీ
## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 28 (వార్త వేదిక సూర్య):** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొదిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న ఉద్యమకాంక్ష నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్,రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజ్జిమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్,ఉపాధ్యక్షులు ఖదీర్, యండి సబీర్, ఎలియజ్ బాబా, SK బురానోద్దీన్, మైనార్టీ నాయకులు ఖాజా,మార్కెట్



కమిటీ డైరెక్టర్ దస్తగిరి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, మోయిన్ ,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పెండింగ్ డిఏలను వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
టీఎస్, యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసాచారి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలు పరిష్కారం కాక ఆవేదనలో ఉన్నారని, నాలుగు పాత డీఏలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు వెంటనే పిఆర్సిని విడుదల చేయాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల కు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మరొ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వద్త రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జి.అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాసరెడ్డి, ఆర్ రమాదేవి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, వేదశ్రీ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏం మురళయ్య మరియు వివిధ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

## పేపర్ వాల్యుయేషన్ సెంటర్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
పేపర్ వాల్యుయేషన్ సెంటర్లో, మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్క సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నల్గొండ పట్టణంలోని కేపీఎం జూనియర్ కళాశాలలో పేపర్ వాల్యుయేషన్ సెంటర్లో కనీస మాలిక సదుపాయాలు అనగా ఫ్యాన్లు త్రాగునీరు టాయిలెట్ రూమ్ లు సరిగా లేవు అన్నారు శానిటైజేషన్ లేదు ఒక రూమ్ లో దాదాపు 40 మంది కూర్చొని పేపర్ దిద్దడం అంతేగాక ఉక్కపోత రూముల పక్కన కంపు వాసన ఇవన్నీ సమస్యలు ఉన్నాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని,



కనీసం పేపరుద్దడానికి పెన్నులు, పెన్సిల్ ఎరేజర్, చెక్మార్, స్టేషనరీ సామాను ఇచ్చేవారు, ఇప్పుడు అలాంటి ఇవ్వడం లేదు, బిల్లులు మాత్రం పెట్టుకొని వాడేస్తున్నారు, క్యాంపుకు కావలసిన మౌలిక సలహాలకు ప్రభుత్వం డబ్బు చెల్లిస్తున్న అధికారులు మాత్రం ఏర్పాటు చేయడం లేదు అన్నారు గురువారం స్టార్ట్ అయిన బాటని జువాలజీ హిస్టరీ పేపర్లు రూమ్ లేక ఆరు బయట కూర్చొని పేపర్ దిద్దుతున్నారు తెలుగు పూర్తి అయిన తర్వాత మిగతా సబ్జెక్టులకు అవకాశం ఇవ్వాలని నిబంధనలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా క్యాంపు నడుపుతున్నారు ఆన్సర్ కీ లేకుండా పేపర్ దిద్దుతున్నారు. రోజుకు 30 పేపర్లతో దిద్దాల్సి ఉండగా 40 పేపర్లను దిద్దిస్తున్నారు బెదిరిస్తున్నారు. విద్యార్థుల పన్యాయం జరిగితే డిఐఓ దసరా నాయక్ క్యాంప్ ఆఫీసర్ లేదే బాధ్యత వహించాలని అధ్యాపకులు వాపోతున్నారు.

## మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఐద్వా డిమాండ్

### ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో పోలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన ఐద్వా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలు అవుతున్న పింఛన్లు రావడం లేదు గత పది సంవత్సరాల నుండి



రేషన్ కార్డులు కూడా రావటం లేదు సంక్షేమ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు అవసరం వెంటనే రేషన్ కార్డు అమలు చేయాలని కోరుతూ పింఛన్లు కూడా ఇవ్వాలని కోరుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన 6 గ్యారంటీలు అమలు కాలేదని అన్నారు. వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ జిట్టా సరోజ, నిమ్మల పద్మ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిల్లా కమిటీ సభ్యులు శీలం పద్మ, లక్ష్మి, సైదమ్మ పాల్గొన్నారు.

## పంచాంగ ఆవిష్కరణ చేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,మార్చి 28(వార్త అమెరికా సూర్య):**
శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర అష్టమ వార్షికోత్సవ పంచాంగ ఆవిష్కరణ స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి , నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంచాంగ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజ



నేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షులు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ, గౌరవ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు , ముఖ్య సలహాదారులు రుద్రాక్ష నరసింహ, ఎల్లమ్మ గుడి అయ్యగారు గాదే దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా నల్లగొండ పట్టణ అభివృద్ధి చేస్తున్నాం..

### మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.

### నల్లగొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాల అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
ప్రణాళిక బద్ధంగా నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. "ుక్రవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న మూడు నెలల్లో తాగునీరు ,విద్యుత్తు, తదితర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.



అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ పట్టణంలో ఎలాంటి తాగినీటి సమస్య లేదని, రానున్న పది పదిహేను రోజుల్లో పది పదిహేను రోజుల్లో వరి కోతలు పూర్తయితాయని, అప్పుడు నల్గొండ పట్టణానికి సమీపంలో ఉన్న పానగల్ ఉదయ సముద్రం రిజర్వాయర్ను పూర్తిగా నింపుతామని, దానివల్ల పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య రాదని చెప్పారు. పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ తో పాటు, కోటి రూపాయలతో 8 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.600 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ వంటివి చేపట్టడం జరిగిందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు రానున్న 15 రోజుల్లో ఇంటింటికి కొత్తగా రెండు బుట్టలను ఇచ్చేందుకు టెండర్లు పిలువనున్నామని, ప్రజలు వారి బాధ్యతగా భావించి మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. డంపింగ్ యార్డ్, ఎస్టిపీలను నూతన సాంకేతిక టెక్నాలజీతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులందరూ మూడు నెలలు మున్సిపల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేయాలని ,ప్రత్యేకించి వార్డు అధికారులు సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పారిశుధ్యం విషయంలో సహకరించడంతోపాటు, పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. ఎస్ డి ఎఫ్ ద్వారా 125 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. టిఎఫ్ఐ డిసి కింద 12 కోట్లు ఐటీవలే మంజూరు చేయించడం జరిగిందని, జూన్ మొదటి వారంలోగా పట్టణంలోని అన్ని రహదారులపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేస్తామని చెప్పారు. లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 120 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మించనున్నామని,ఈ రెండు గుట్టలను కలిపేలా రోప్ వే మంజూరు చేస్తామని, వీటిని టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నల్గొండ పట్టణ సమీపంలో బక్కతాయికుంట లిఫ్ట్ ఇరిగేషన్ ఈ పనులకు మూడవ తేదీ శంకుస్థాపన చేయనున్నామని,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు వల్ల నల్గొండ పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా పూర్తయినట్లు ఆయన తెలిపారు.

అంతకుముందు మంత్రి జిల్లా అధికారులతో పై అంశాలపై సమీక్షిస్తూ పట్టణంలో చేపట్టిన తాగునీటి ట్యాంకులతో పాటు, చండూరు, హాలియా పట్టణాలలో చేపట్టిన తాగునీటి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మే మొదటి వారంలో తాగునీటికి ఇంకా డిమాండ్ ఉండే ఆస్కారం ఉన్నందున ఎక్కడ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, తాగునీటి పనులు అన్నింటిని ప్రత్యేకించి వాటర్ ట్యాంక్ పనులను అదనపు సిబ్బంది నియమించి పూర్తిచేయాలని అన్నారు. పానగల్ రిజర్వాయర్ను పూర్తిగా నీటితో నింపాలని, ఏకేబిఆర్ నుండి రెండు మోటార్లు నడిపిస్తూ పానుగల్ కూడా వచ్చేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంలోని తాగునీటి పరిస్థితిని ఆయన మాజీ కౌన్సిలర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే మొత్తం వార్డులను పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవి చాలా ముఖ్యమైందని ప్రతి పౌరుడికి నీళ్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వాన్నిదని తెలిపారు .ప్రాపర్టీ టాక్స్, రెవెన్యూ కలెక్షన్లపై మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్యాక్స్ వి చెల్లించాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు వేరుగా మున్సిపల్ వాహనాలకు ఇచ్చి పారిశుధ్యం విషయంలో సహకరించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, రెవెన్యూ కలెక్షన్ పై సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 25. (వార్త వేదిక సూర్య):**
మైనార్టీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రంజాన్ సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మదీనా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మదీన మజీద్ ర్యాంప్ అభివృద్ధికి అలాగే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష పదవిని ముస్లింలకే ఇస్తున్నామని, దేవరకొండ రోడ్ లో 50 ఎకరాల స్థలంలో 2200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఇక్కడ పేద వారికి ఇళ్లను ఇవ్వనున్నామని,




అందులో ముస్లింలకు కూడా ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఎంతోమంది ముస్లిం ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయంతో పాటు, మున్సిపాలిటీ తదితర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్నారని, ముస్లింలు వారికి ఏదైనా ఆపద వచ్చినప్పుడు తనకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. 140 కోట్ల రూపాయలతో లతీఫ్ గుట్టకు డబుల్ రోడ్డును వేసేందుకు టెండర్లను పిలవడం జరిగిందని, ఏప్రిల్ 3 ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని, లతీఫ్ సాబ్ గుట్ట నుండి బ్రహ్మం గారి గుట్ట ను కలుపుతూ రోప్ వే ఏర్పాటుతో పాటు, టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు మంజూరూ అయ్యిందని మంత్రి తెలిపారు. క్లాక్ టవర్ నుండి బస్టాండ్ రోడ్డును అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం నుండి మిర్యాలగూడ రోడ్డును పూర్తి చేస్తామని, ఇందులో భాగంగా డిఈఓ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు డబుల్ రోడ్డు ను పూర్తిగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన తెలిపారు.

అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మదీన మజీద్ పెద్దలు మౌలానా తదితరులు ఉన్నారు

# రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుఉమ్మడి నల్లగొండ జిల్లాల బీజేపీ కిసాన్ మోర్చా రైతు సత్యాగ్రహం కార్యక్రమం నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. ముఖ్యంగా యాసంగి సీజన్ పూర్తి కావస్తున్నా ఇంకా రైతు భరోసా ఇవ్వకపోవడం గురించి. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని అమలు చెయ్యాలని ఎండిపోయిన వరి పైరుకు ఎకరానికి 30,000 రూ. నష్టపరిహారం ఇవ్వాలని దొడ్డు రకం వడ్లకు కూడా రూ. 500 బోనస్ ఇవ్వాలని యాసంగి వరి కోతలు మొదలైనందున వెంటనే ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలు ప్రారంభించాలని సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గొంగడి మనోహర్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి , భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పడమటి జగన్ మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా భువనగిరి జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు గుండా నవీన్ రెడ్డి గుడుగుంట్ల సాయన్న గౌడ్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 28 (వార్త వేదిక సూర్య):**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం మైనార్టీ సోదరులకు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మరియు అధికారులతో కలిసి పాల్గొని,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయ



మన్నారు.రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు..

ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, RDO రమణా రెడ్డి, మున్సిపల్ కమీషనర్ భాస్కర్ రెడ్డి,



తహసీల్దార్ సంతోష్ కిరణ్, CI నరసింహులు పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య, మాజీ పట్టణ కౌన్సిలర్ భూదేవి సైదులు,మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**